# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 5 మే 2025

సంపుటి: 15, సంచిక: 28, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


### అందాల పోటీల కోసం...
## ముస్తాబవుతున్న భాగ్యనగరం




మిస్ వరల్డ్ పోటీల కోసం జిగేల్ మనేలా మెరవనున్న నగరం

నగరానికి చేరుకుంటున్న అందాల భామలు 2



త్రివిధ దళాధిపతులతో ప్రధాని
## వరుస సమావేశాలు
2

### పాకిస్తాన్‌కు ఖాయంగా...
# బుద్ధి చెబుతాం

**ప్రధాని మోడీ పనితీరు తెలిసిన ఏ ఒక్కరికైనా ఈ విషయంపై అనుమానాలు ఉండవు**

- ప్రధాని నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది ఖచ్చితంగా జరిగి తీరుతుంది
- సైనికుల భద్రత, సరిహద్దుల రక్షణ నా బాధ్యత
- దేశాన్ని నాశనం చేయాలనుకునే వారి అంతు చూస్తాం
- భారత్ శక్తి సాయిధ బలగాల్లోనే కాదు, సంస్కృతి లోనూ ఉంది
- సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలకు ప్రాధాన్యత
- సనాతన సంస్కృతి జాగరణ్ ఉత్సవంలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్



న్యూఢిల్లీ మే 4 (నిఘా న్యూస్) భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. దిల్లీలో జరిగిన సనాతన సంస్కృతి జాగరణ్ మహోత్సవంలో పాల్గొన్న ఆయన భారత్ శక్తి దాని సాయుధ దళాలల్లోనే కాదని, దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతలో కూడా ఉందన్నారు. ఆర్థికంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా బలంగా మారినప్పుడే వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించిన వాళ్లమవుతామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్, ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా

..మిగతా 2లో

### రష్యా నుంచి... ఇగ్లా-ఎస్
## స్వల్ప శ్రేణి క్షిపణుల రాక

భారత్‌కు చేరిన తొలి విడత ఆయుధాలు

డ్రోన్లు, యుద్ధ విమానాలను కూల్చి వేయగల సామర్థ్యం

పశ్చిమ సరిహద్దుల్లో రక్షణ బలోపేతంపై దృష్టి 2



### అమాయకులను చంపిన మావోలతో
## చర్చలు ఉండవు

మావోయిస్టులతో చర్చలు చేయాలని పోటీపడి ప్రకటనలు గుప్పిస్తున్న కాంగ్రెస్ బీఆర్ఎస్

కాళేశ్వరంపై కేంద్ర సంస్థ నివేదిక ఇచ్చినా చర్యలు ఏవి..!

కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ మే 4 (నిఘా న్యూస్) మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టంచేశారు. తుపాకీ వీడనంత వరకు వారితో మాట్లాడే ఊసే ఉండదని తెలిపారు. కరీంనగ ర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ మావోయిస్టులతో ఇక మాటల్లేవ్, మాట్లాడుకోడాల్లేవ్. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టన పెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్. మావోయిస్టులపై నిషేధం విధించింది కాంగ్రెస్సే. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్, అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపారు. ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నాయని మండిపడ్డారు.

**కేంద్రం కుల గణన నిర్ణయం తీసుకోవడం చరిత్రాత్మకం**

'కేంద్రం కుల గణన నిర్ణయం తీసుకోవడం చరిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన

..మిగతా 2లో



తెలంగాణలో చేపట్టిన కులగణనకు
## చట్టబద్ధత లేదు

రూ.5,413 కోట్లతో మెరుగైన కనెక్టివిటీ కోసం ప్రాజెక్టులు

నేడు కేంద్రమంత్రి గడ్కరీచే ప్రారంభోత్సవాలు భూమి పూజలు

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ మే 4 (నిఘా న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులనకు చట్టబద్ధత లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన కులగణనలో అనేక తప్పిదాలు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రహదారి మౌలిక సదుపాయాల కల్పనకు అతిపెద్ద ముందడుగు పడిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 5 వ తేదీన రూ. 5,413 కోట్ల విలువైన వివిధ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారని, భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఈ రహదారి ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రంలో కనెక్టివిటీని

..మిగతా 2లో

### ప్రభుత్వ స్థలంలో...
## కబ్జాదారుల నిర్మాణాలు

ప్రభుత్వ స్థలం అని హెచ్చరిక బోర్డులు పెడతానన్న ఎమ్మార్వో

మూడు నెలలు గడుస్తున్నా ముందడుగు వేయని వైనం

ఇంతకీ ఎమ్మార్వోను ఆపుతున్న శక్తులపై సర్వత్రా చర్చ

హైదరాబాద్ మే 4 (నిఘా న్యూస్) మేడిపల్లి గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 62/1 లో గల 2,355 గజాలు ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు లేఅవుట్ ను సృష్టించి ఆ స్థలాన్ని ప్లాట్లుగా చేసి కొంతమందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ విషయం ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే తాను ప్రభుత్వ భూమి అన్న బోడును పెడతానని భరోసా కల్పించారు. అయితే ఎమ్మార్వో భరోసా కి మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ స్థలంలో అక్రమ లేఅవుట్ చేయడమే కాకుండా ప్రహరీ





ప్రభుత్వ స్థలంలో నేతల లే అవుట్

సమీపంలోని సర్వే నంబర్ వేసి దర్జాగా రిజిస్ట్రేషన్లు

- అన్ని తెలిసినా ఎమ్మార్వో మౌనంపై అనుమానాలు
- స్థానికుల ఫిర్యాదుతో ప్రభుత్వ స్థలంలో బోర్డు పెడతానని ఎమ్మార్వో హామీ

2

నిఘా

kalam nigha 09-01-2025 Page 1 09 Jan 2025
https://epaper.kalamnigha.in/clip/60247

నిర్మించి, విద్యుత్ స్తంభాలను సైతం వేశారు. పట్టపగలే ప్రభుత్వ స్థలాన్ని తెగ నమ్ముకుంటున్న కబ్జాదారుల భారతం పట్టడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 శాతం విఫలం అయ్యారని స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వ స్థలం అని అనేక విచారణలలో తేలిందని, ఈ వ్యవహారంపై కేసులు సైతం నమోదు చేశారు. న్యాయస్థానంలో విచారణ జరుగుతున్న నేపథ్యంలో సదరు స్థలంలో నిర్మాణాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై హైకోర్టులో జరుగుతున్న విచారణను కొట్టివేయాల్సిందిగా కబ్జాదారులు వేసిన పిటిషన్ ను హైకోర్టు తోసి పుచ్చింది. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కంకణం కట్టుకున్న ఓ పోలీసు కానిస్టేబుల్ లక్షల రూపాయల ఖర్చుతో న్యాయ పోరాటం చేస్తున్న వ్యవహారాన్ని నిఘా దినపత్రిక వరుస కథనాల రూపంలో పాఠకులకు త్వరలో అందిస్తుంది.



లోయలో పడిన
## సైనిక వాహనం
ముగ్గురు జవాన్ల మృతి
2



నేటి నుండి ముచ్చింతల్‌లో
## బ్రహ్మోత్సవాలు
2



మాల్దీవుల అధ్యక్షుడి
## మరాథన్ ప్రెస్ మీట్

ఏకంగా 15 గంటల పాటు విలేకరుల సమావేశం ఓ ప్రపంచ రికార్డ్

గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు

2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ

2

### కడపలో మహానాడుకు
## తెలుగుదేశం సన్నాహాలు

మే 18 నాటికి అన్ని కమిటీలు పూర్తి చేయాలి

ఈ నెలలోనే అన్నదాత పథకాన్ని ప్రారంభిస్తాం

త్వరలో మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ

పాఠశాలల ప్రారంభానికి ముందే తల్లికి వందనం అందజేత

ఎమ్మెల్యేలు, నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

2

### డిజిటల్ పరిశ్రమలకు...
## ప్రపంచ గమ్య స్థానంగా ఏపీ

జీవోఏపీ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో అవగాహన ఒప్పందం

25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ప్రాజెక్ట్

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబు వెల్లడి



2

# రష్యా నుంచి... ఇగ్లా-ఎస్ స్వల్ప శ్రేణి క్షిపణుల రాక

**భారత్‌కు చేరిన తొలి విడత ఆయుధాలు**

**డ్రోన్లు, యుద్ధ విమానాలను కూల్చి వేయగల సామర్థ్యం**

**పశ్చిమ సరిహద్దుల్లో రక్షణ బలోపేతంపై దృష్టి**



న్యూఢిల్లీ మే 4 (నిఘా న్యూస్) భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే శగా కీలక అడుగు పడిర. పొరుగు దేశాల నుంచి పొంచి ఉన్న ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా స్వల్ప శ్రేణి వాయు రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకునేందుకు భారత్ చర్యలు చేపట్టిం. ఇందులో భాగంగా రష్యా నుంచి అత్యాధునిక ఇగ్లా-ఎస్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను సేకరించిం. ఇప్పటికే కొంత స్టాక్ భారత్‌కు చేరగా, వీటిని వినియోగానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనిక దళాలకు ప్రభుత్వం కృంచిన అత్యవసర సేకరణ అధికారాలను ఉపయోగించి ఈ క్షిపణులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. కొన్ని వారాల క్రితమే ఈ ఆయుధ వ్యవస్థలు భారత్‌కు చేరాయి. శత్రువులకు చెందిన యుద్ధ విమానాలు, హెకాప్టర్లు, మానవరహిత డ్రోన్లు వంటి గగనతల లక్ష్యాలను తక్కువ ఎత్తులోనే గుర్తించి, ధ్వంసం చేయగల శక్తి ఈ ఇగ్లా-ఎస్ క్షిపణులకు ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమారు రూ. 260 కోట్ల వ్యయంతో ఈ కొనుగోలు జరిగినట్లు అంచనా. ముఖ్యంగా దేశ పశ్చిమ సెక్టార్‌లోని సరిహద్దుల వెంబడి వీటిని మోహరించే అవకాశాలున్నాయని రక్షణ వర్గాలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలోనే, వాయు రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత సైన్యం తాజాగా మరో ముందడుగు వేసిం. ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో కొత్తగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కొనుగోలు కోసం టెండర్‌ను విడుదల చేసిం. ఈ ఆయుధ వ్యవస్థలు ఇప్పటికే భారత వాయుసేన అమ్ముల పొదిలో కూడా ఉండటం గమనార్హం. దళాలను నిరంతరం యుద్ధ సన్నద్ధతతో ఉంచడంలో భాగంగా ఆయుధాలు, విడిభాగాల సేకరణను ఫాస్ట్‌ట్రాక్ పద్ధతిలో చేపట్టడం ఇటీవల కాలంలో పెరిగింది. భారత సైన్యం 1990ల నుంచే ఇగ్లా క్షిపణులను వినియోగిస్తోంది. కాలక్రమేణా వీటిని ఆధునీకరించి ఇగ్లా-ఎస్ వెర్షన్‌ను అభివృద్ధి చేశారు. ముఖ్యంగా, పొరుగున ఉన్న పాకిస్థాన్ సైన్యం పలు రకాల డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కోవడానికి ఇగ్లా-ఎస్ వంటి స్వల్ప శ్రేణి క్షిపణులు అత్యంత కీలకమని భావిస్తున్నారు. వీటితో పాటు, లేజర్ బీమ్ రైడిరగ్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కొత్త తరం ఇగ్లా క్షిపణులపై కూడా భారత్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్ వంటి వ్యవస్థలను కూడా మోహరించడం ద్వారా సరిహద్దుల్లో గగనతల రక్షణను మరింత పటిష్టం చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.



## అందాల పోటీల కోసం... ముస్తాబవుతున్న భాగ్యనగరం

**మిస్ వరల్డ్ పోటీల కోసం జిగేల్‌మనేలా**

**మెరవనున్న నగరం**

**నగరానికి చేరుకుంటున్న అందాల భామలు**

హైదరాబాద్ మే 4 (నిఘా న్యూస్) మహానగరం ప్రపంచ సుందరీమణుల పోటీలకు ముస్తాబవుతోంది. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవనాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్‌ఎంసీ నడుంబిగించింది. అందాల భామలు, అతిథులు తిరిగే రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆ దిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు. ఇప్పుడిప్పుడే ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు. పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది. ప్రపంచ సుందరి పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను సైతం జీహెచ్‌ఎంసీ చేపట్టబోతోంది. నగరంలో ఉన్న 250 బస్టాపులపై ఫ్లెక్సీ బోర్డులు, పలు వారసత్వ కట్టడాలు, రహదారుల్లో రూ.1.8 కోట్లతో ఎల్‌ఈడీ విద్యుద్దీపాల ఏర్పాటు, సెల్ఫీ పాయింట్లు, ఇతరత్రా ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయి. హైటెక్‌సిటీ ప్రాంతమంతా అందాలే పోటీదారులు, అతిథులు ఆ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో విహరించే అవకాశం ఉండటంతో రూ.1.89 కోట్లతో వంతెనలపై క్రాష్ బారియర్లు, రోడ్లు విభాగినులు, కాలిబాటలకు రంగులు సైతం వేస్తున్నారు. యూటర్న్‌లు, రహదారులకు మరమ్మతులు, లేన్ మార్కింగ్ చేస్తున్నారు. చౌమహల్లా ప్యాలెస్, చార్మినార్, తదితర ప్రాంతాలనూ అతిథులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు. అక్కడా మరమ్మతులు చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ చెప్పింది.



## పాకిస్తాన్‌కు ఖాయంగా... బుద్ధి చెబుతాం

మొదటి పేజీ తరువాయి...

జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే, రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే, సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ముష్కరులు సృష్టించిన మారణహోమంలో 26 మంది అసువులు బాసారు. దీనితో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## తెలంగాణలో చేపట్టిన కులగణనకు చట్టబద్ధత లేదు

మొదటి పేజీ తరువాయి...

మెరుగుపరుస్తాయని, ఆర్థిక వృద్ధిని పెంపొందిస్తాయని, ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని వివరించారు. దృఢమైన, భవిష్యత్ అవసరాలను తీర్చగలిగే మౌలిక సదుపాయాల కల్పన ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతర సహకారాన్ని అందిస్తూనే ఉంటుందని వివరించారు. సిర్పూర్-కాగజ్‌నగర్ ప్రాజెక్టు విలువ రూ.3,862 కోట్లు ఉంటుందని తెలిపారు. రూ.3694 కోట్ల వ్యయంతో 123 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సవం, రూ.168.47 కోట్ల వ్యయంతో 8.1 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ప్రాజెక్టు విలువ రూ. 1,552.91 కోట్లు అని తెలిపారు. రూ.895.64 కోట్ల వ్యయంతో 22.57 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సం, రూ.657.27 కోట్ల వ్యయంతో 20.87 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు.





## త్రివిధ దళాధిపతులతో ప్రధాని వరుస సమావేశాలు

న్యూఢిల్లీ మే 4 (నిఘా న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయా దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి గ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోం. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే. అలాగే ఉగ్రదాడి నేపథ్యంలోనే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగిం. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిరగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.



## అమాయకులను చంపిన మావోలతో చర్చలు ఉండవు

మొదటి పేజీ తరువాయి...

సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదని బండి ప్రశ్నించారు.



## నేటి నుండి ముచ్చింతల్‌లో బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్ మే 4 (నిఘా న్యూస్) మే 5వ తేదీ నుండి ముచ్చింతల్ లో 16వ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల కోసం సాకేత క్షేత్రాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేస్తున్నారు. రేపటి నుండి ఈనెల 11వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. చిన జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ క్రతువును తిలకించేందుకు పెద్ద భక్తులు తరలి రానున్నారు.

## మాల్దీవుల అధ్యక్షుడి మరాథన్ ప్రెస్ మీట్

**ఏకంగా 15 గంటల పాటు విలేకరుల సమావేశం ఓ ప్రపంచ రికార్డ్**

**గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు**

**2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ**

మాలే మే 4 (నిఘా న్యూస్) ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేకరుల సమావేశం నిర్వహించిన దేశాధినేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టించారు. శనివారం జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది. ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడిరచారు. ఈ సుదీర్ఘ సమయంలో ఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి. ఈ మారథాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌తో, గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొమిర్ జెలెన్‌స్కీ పేరిట ఉన్న రికార్డును ముయిజ్జు అధిగమించినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం అధికారికంగా ప్రకటించిం. 2019 అక్టోబర్‌లో జెలెన్‌స్కీ ఏకంగా 14 గంటల పాటు విలేకరులతో సమావేశమై అప్పటి ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇప్పుడు ముయిజ్జు ఆ రికార్డును తిరగ రాశారు. మాల్దీవుల అధ్యక్షులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు. 2009లో అప్పటి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగి తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును ప్రపంచానికి తెలియజేసేందుకు హిందూ మహాసముద్రం అడుగున మంత్రివర్గ సమావేశం నిర్వహించి సంచలనం సృష్టించారు. తాజాగా ముయిజ్జు సుదీర్ఘ ప్రెస్ మీట్‌తో మరోసారి మాల్దీవులు వార్తల్లో నిలిచాయి.



## లోయలో పడిన సైనిక వాహనం

**ముగ్గురు జవాన్ల మృతి**

శ్రీనగర్ మే 4 (నిఘా న్యూస్): జమ్మూ కశ్మీర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుం. ముగ్గురు సైనిక సిబ్బం ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో వారు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన రాంబన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళుతున్న సైనిక కాన్వాయ్‌లోని ఒక ట్రక్కు, జాతీయ రహదారి 44పై ప్రయాణిస్తోంది. చష్మా సమీపంలోకి రాగానే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రక్కు రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 700 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే సైన్యం, స్థానిక పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు, స్థానిక వాలంటీర్లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. అయితే, లోయలో పడిన వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు అధికారులు తెలిపారు. మరణించిన వారిని సిపాయిలు అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. వారి మృత దేహాలను లోయ నుంచి వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్‌లోని ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. గత మార్చి నెలలో కూడా రాంబన్, రియాసి జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో వాహనాలు లోయల్లో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## కడపలో మహానాడుకు తెలుగుదేశం సన్నాహాలు

అమరావతి మే 4 (నిఘా న్యూస్) టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు పూర్తి చేయాలని ఆదేశించారు. కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించనున్నారు. మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతంలో కార్యకర్తల కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేసినా వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తోందని, తిప్పికొట్టండని శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ నెలలోనే అన్నదాత పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. "పాఠశాలల ప్రారంభానికి ముందే తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు రూ.15 వేలు అందిస్తాం. సూపర్-6 హామీలు అమలు చేయడంతో పాటు ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చి జూన్ 12 నాటికి ఏడాది పూర్తవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న కారక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అధికశాతం కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కోపరేటివ్, ఏఎంసీ ఛైర్మన్‌ల నామినేటెడ్ పదవులను భర్తీ చేశాం. మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. సామాజిక న్యాయం పాటించి పదువులకు ఎంపిక చేస్తున్నాం. పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు మే 18 నాటికి పూర్తి చేయాలి. ఈ సారి మహానాడును కడపలో 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ పూర్తి చేస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలి. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. కార్యకర్తల, ప్రజల అభిప్రాయాల మేరకు నాయకులు పని చేయాలి. గుజరాత్ మోడల్ ఏపీలోనూ అమలవ్వాలి. సుస్థిర ప్రభుత్వం ఉండటంతో గుజరాత్ కంటే వేగంగా అభివృద్ధి చెందుతోందని సీఎం తెలిపారు. అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలందరినీ అభినందిస్తున్నా. రాష్ట్రానికి గతంలో ప్రధాని నరేంద్రమోడీ వచ్చినప్పటికీ ఈసారి అన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగింది. రాజధాని పనుల పున:ప్రారంభం కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి అమరావతిపై మళ్లింది. ప్రజలు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి సభకు వచ్చి వెళ్లేదాకా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా పున:ప్రారంభం చేశాం. వికసిత్ భారత్ 2047కు అమరావతి బలమైన పునాదిగా మారుతుందని ప్రధాని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఇక ఇబ్బందులు లేకుండా ముందుకెళ్తుంది. ఐదు కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి అమరావతి ప్రతీక. యువతకు అవకాశాలు, ఉద్యోగాలు కల్పించే విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుంది. ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పున:నిర్మాణం చేస్తామని ప్రధాని మోదీ, నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చాక గతి తప్పిన రాష్ట్రాన్ని గాడినపెట్టాం. పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం అని వ్యాఖ్యానించారు.

## డిజిటల్ పరిశ్రమలకు... ప్రపంచ గమ్య స్థానంగా ఏపీ



అమరావతి మే 4 (నిఘా న్యూస్) ఏపీలోని కూటమి ప్రభుత్వం భారీ పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో ప్రముఖ సంస్థతో కీలక ఒప్పందం చేసుకుం. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. ఇండియాలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి 'జీవోఏపీ' క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో ఏపీ ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం చేసుకుందని చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. "భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్‌ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి 'జీవోఏపీ' క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ఎఫ్‌డీఐని ఆకర్షించడానికి, పెద్ద ఎత్తున అభివృద్ధిని తీసుకురావడానికి, స్థానిక ప్రతిభను క్రియేట్ ఇన్ ఏపీ 'జీవోఏపీ' క్రియేట్ ఫర్ ది వరల్డ్‌కు శక్తివంతం చేయడానికి సిద్ధంగా ఉం. ఈ ప్రపంచ స్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, లీనమయ్యే కథ చెప్పడం, ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు, మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీతో ఏపీ సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా మారనుందని సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

# మే 11న మధుసూదన్ రావు సంస్మరణ సభ

**హాజరుకానున్న బి.వి.రాఘవులు, తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని తదితరులు**



**వైరా, మే 4 (నిఘా న్యూస్):** సిపిఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, వైరా, కొణిజర్ల ప్రాంతాల కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభ సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మే 11వ తేదీన వైరా మున్సిపాలిటీ పరిధిలో ని లాలాపురం గ్రామంలో జరుగుతుందని, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అబిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సంస్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఆదివారం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సమావేశం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణకు ఎనలేని కృషిచేసిన పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు అని కొనియాడారు. అనేక నిర్బంధాలు, దాడులు, రాజకీయ ఘర్షణలను తట్టుకొని నిలబడి పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేశారని అన్నారు. ప్రజల అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడారని, అనేక గ్రామాల్లో పార్టీని దెబ్బతీయడం కోసం పాలకవర్గాలు, రాజకీయ పక్షాలు చేసిన కుట్రలను భగ్నం చేస్తూ పేదల పక్షాన నిలబడ్డారని ఆయన తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరిగే నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు సంక్రాంతి మధుసూదన్ రావు సంస్కరణ సభకు సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవలు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం. సాయిబాబ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన ప్రకటించారు. మే 11న జరిగే సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అబిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం వహించకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయ మూర్తి ప్రియదర్శిని కన్ను మూత



**హైదరాబాద్, మే 4 (నిఘా న్యూస్):** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. విశాఖలో జన్మించిన జస్టిస్ గిరిజ ఎన్ బి ఎం లా కాలేజీలో న్యాయశాస్త్రంలో పట్టా, 'లేబర్ అండ్ ఇండస్ట్రీ లా'లో మాస్టర్స్, 3 విభాగాల్లో పీజీ పూర్తి చేశారు. 2008-2021 మధ్య అనేక జిల్లా కోర్టులకు జడ్జిగా పనిచేశారు. 2022లో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపికయ్యారు.

## చెంగిచెర్లలో పిస్తా హౌస్‌కు నో పార్కింగ్

**పార్కింగ్ లేకుండానే జేపీ కాంప్లెక్స్ లో ఓయో హెూటల్**
**సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణం, మరో వైపు సెల్లార్**
**మున్సిపల్ అధికారులకు కాలనీవాసుల ఫిర్యాదు**




**బోడుప్పల్, మే 4 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ పరిధిలోని బృందావన కాలనీలో జేపీ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న "ఓయో" హెూటల్,దత్వరలో ప్రారంభానికి సిద్ధమైన "పిస్తా హౌస్" హెూటల్ కు సరైన పార్కింగ్ లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సదరు జేపీ కాంప్లెక్స్ యాజమాన్యం సరైన పార్కింగ్ వసతులు కల్పించి కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని లేనిపక్షంలో జేపీ కాంప్లెక్స్ పర్మిషన్లు రద్దు చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు.

## దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ




**శ్రీకాళహస్తి, మే 4 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో నగరి వీధిలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యంగులకు ఉచిత సరుకులు పంపిణీ కార్యక్రమానికి హాజరైన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి, బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంస్థకు సహాయ సహకారాలు అందిస్తామని వీరు మరింత మెరుగ్గా అందరికీ సేవ చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయబాబు వ్యవసాయ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు బిజెపి నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట్ ఎస్టీపీని సందర్శించిన సిఎస్



**హైదరాబాద్, మే 4 (నిఘా న్యూస్):** ఎస్టీపీల నిర్మాణ ప్రాజెక్టు ప్యాకేజ్ – 1లో భాగంగా అంబర్ పెట్ లో నిర్మిస్తున్న 212.5 ఎమ్మెల్డీ సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్టీపీ) నిర్మాణ పనులను అదివారం రాష్ట ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు సందర్శించారు. వీరి వెంట పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఐడియా శ్రీనివాస్



**ఆలేరు, మే 4 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సముద్రాల ఐడియా శ్రీనివాస్ ను బిజెపి ఆలేరు పట్టణ శాఖ అధ్యక్షుడు నంద గంగేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద గణేష్ వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సముద్రాల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ మరిన్ని ఉన్నత పదవులు చేకూర్చాలని భగవంతుని కోరుకున్నారు. బిజెపిలో జిల్లా బాధ్యతలు చేపడుతూ స్వీకరిస్తూ ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు బిజెపి పట్టణ శాఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబెర్ వడ్డెమాన్ నరేందర్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కార్యకృష్ణ సుక్కరాజు పాసికంటి సోమయ్య ఎలగందుల రమేష్ మక్కు ద్వారపు రమణ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తదానం చేయడాన్ని బాధ్యతగా భావించాలి

**ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి**




**శ్రీకాళహస్తి, మే 4 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 58మంది యువకుల విచ్చేసి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఆర్డీవో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ యువతరం సేవా సమితి వారు గత పది సంవత్సరాలుగా వేసవి కాలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఒక బాధ్యతగా భావించి ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ఒకరి ప్రాణాన్ని నిలబెట్టడం అని ఆయన తెలియజేశారు. యువతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ వేసవికాలంలో రక్త కొరతతో ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలు ఎక్కువగా ఉండడం చేత రక్తదాన శిబిరాలు తక్కువగా ఉండడం వలన ఈ కొరత ఏర్పడు తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా వేసవి కాలంలోనే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వేసవిలో రక్తదానం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రాజేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు స్వర్ణమూర్తి, కల్పన యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## భావితరాలకు భగీరథుడు ఆదర్శప్రాయుడు




**సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య సగర**

**నారాయణఖేడ్, మే 4 (నిఘా న్యూస్):** పట్టుదలకు పరిశ్రమకు ప్రతిరూపమైన భగీరదుడు భావితరాలకు, ప్రత్యేకంగా ఆధునిక యుగానికి ఆదర్శప్రాయుడని సగర సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అంజయ్య సగర అన్నారు. ఆదివారం సగరుల(ఉప్పర) కులదైవం భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివుని ప్రత్యక్షం కోసం ఘోర తపస్సు ఆచరించి ఆయన మెప్పును సంపాదించి, గంగను దివి నుండి భూమిపైకి తీసుకువచ్చింది భగీరథుడెనన్నారు. ఆ మహనీయుని స్మరించడం పూజించడం ఎంతో అవసరమని అని ఆయన కొనియాడారు.ప్రస్తుతం సగర కులస్తులు అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురయ్యారన్నారు. అందువల్ల సగర కులస్తులను ప్రభుత్వం బీసీ డీ నుండి బీసీ ఏ లోకి చేర్చాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సగరులు రాజకీయంగా, ఆర్థికంగా, అన్నిరంగాల్లో రాణించాలన్నారు. హక్కులను సాధించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం తాలూకా అధ్యక్షలు నారాయణ,నాగల్గిద్ద మండల అధ్యక్షులు పండరీ సగర, తాలూకా యువజన అధ్యక్షుడు బాలరాజ్, మానిక్ ప్రభు, పండరీ, విఠల్, గోపాల్ సగర సాయిలు, రామ్, లక్మాన్, సాయిలు, నర్సింలు, విష్ణు, గోపాల్, నరేష్, ర్యాకల్ నర్సింలు తదితరులు ఉన్నారు.

## ఐ ఫోకస్ మిషన్ సూపర్ సండే

**హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి**




**ఉప్పల్, మే 4 (నిఘా న్యూస్):** ఉప్పల్‌లో ఐఫోకస్ మిషన్ ఆధ్వర్యంలో సూపర్ సండే కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక గురువు సద్గురు శివానంద మూర్తి మార్గనిర్దేశంలో వాసుదేవ శర్మ నాయకత్వంలో ప్రారంభమైన ఐ ఫోకస్ మిషన్ దిగ్విజయంగా ముందుకు సాగటం సంతోషకరం, అభినందనీయ మన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, మహిళల్లో ఆత్మవిశ్వాసం, ఉద్యోగుల్లో సమర్థత, యువతలో చైతన్యం, వ్యాపారుల్లో నైపుణ్యం, మొత్తం మీద సమాజ సాధికారతకు మీరు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఇక్కడ చెబుతున్న ఏడు అంశాలు ఫిట్ నెస్, లర్నింగ్, కెరియర్, ఫ్యామిలీ, స్పిర్చువాలిటీ, పవర్ సర్కిల్ అండ్ పర్సనల్ వెల్ బీయింగ్ అనేవి ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యం అని స్పష్టం చేశారు. పవర్ ఫుల్ లైఫ్ లీడ్ చేయడానికి, పవర్ ఫుల్ సొసైటీ రూపుదిద్దు కోవడానికి దోహదం చేస్తాయి. ఏవైనా సమస్యలు వస్తే అందరూ రాజకీయనాయకుల వైపు చూస్తున్నారు. రాజకీయ నాయకులకు బాధ్యత ఉన్నట్లే ప్రతి పౌరుడికి బాధ్యత ఉంటుందని, మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల గురించే అందరూ మాట్లాడుతారు కానీ, ప్రాథమిక విధుల గురించి ఎవ్వరూ మాట్లాడరని, ఎందుకంటే అవి తాను పాటించాల్సి వస్తుంది కాబట్టి, కండ్ల ముందు కనిపించే సమస్యలే, ఒక్క ప్రయత్నం చేస్తే పరిష్కారం లభించేవే,కానీ చాలా మంది మనకు ఎందుకులే అని వెళ్లిపోతారని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఫోకస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలభైరవుని పూజలో అసెంబ్లీ స్పీకర్

**హాజరైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, మే 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్‌లో గల శ్రీ కాల భైరవ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు, ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్, జెట్ట కిషోర్, పిల్లి నాగరాజు, చింతల నరసింహారెడ్డి నిరంజన్ చారి, చిలుకూరి శ్రీకాంత్, బిఎస్ఎన్ఎల్ రాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు



**రామంతాపూర్, మే 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ నుండి ఉప్పల్ వెళ్లే ప్రధాన రహదారి ఐడిఏ మోడ్రన్ బేకరీ వద్ద కొన్ని నెలలుగా డ్రైనేజీ మురుగు నీరు రోడ్డుపై చేరి వాహనదారులు, బాట సారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ వర్షం పడితే ఈ మార్గం నందు మురుగునీరు రోడ్డుపై భారీగా చేరుకొని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్య పాలకులకు అధికారులకు తెలిసిన ప్రయోజనం లేకుండాపోయింది. మురుగునీటిలో నిత్యం నడవడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నది. ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎర్రం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## టియూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శిగా ఆంజనేయులు



**బాలాపూర్, మే 4 (నిఘా న్యూస్):** టియూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా బొల్లంపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు పదిహేడు సంవత్సరాల నుండి వివిధ పత్రికలో పనిచేస్తున్న నాటి నుండి టియూడబ్ల్యూజే సంఘంలో సభ్యత్వం తీసుకొని, క్రియాశీలకంగా పని చేస్తున్నట్లుగా తెలిపారు. సంఘంలో దీర్ఘకాలంగా పని చేస్తున్న కారణంగా సంఘం పెద్దలు గుర్తించి తనకు జిల్లా టియూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కే.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణతో పాటు అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ మాజీ అధ్యక్షుడు ఆనంతుల శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సూచనలు, సలహాలు, ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.



కాల భైరవ స్వామి దేవాలయం పూజల్లో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదివారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజ్ ముదిరాజ్ సన్మానించారు.

– ఉప్పల్, మే 4 (నిఘా న్యూస్):



ముక్కావారిపల్లిలోని టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన వేద పండితులు ముక్కా దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

– రైల్వేకోడూరు, మే 4 (నిఘా న్యూస్):

## 249వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి



**ఉప్పల్, మే 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 249వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి బషీర్ భాగ్ కు చెందిన వేణ్ను న పూల మాల వేశారు. ఈ సందర్భంగా జై భీమ్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ గత 249 వారాలుగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కోసాగిస్తున్నమని ఇదే విధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి, 250 వ వారం సందర్భంగా ఘనంగా ఒక సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు, కోశాధికారి రాపోలు రవి, ఉపాధ్యక్షులు ఏసూరి బాల పోచయ్య, జై భీమ్ అసోసియేషన్ నేత నాగోల్ రమేష్, సాయిప్రసాద్, వేణు , సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వీకెండ్ ప్రదర్శనలు



**ఉప్పల్, మే 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో శ్రీ నటరాజ నృత్య కళానిలయం గురువు గోకరా శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, స్వాగతం, ఏకదంతాయ,ముద్దుగారే యశోద, జతిస్వరం, జయ జనార్ధన కృష్ణ, అయిగిరి నందిని, పలుకే బంగార మాయెనా , పంచభూతాలు, బ్రహ్మమొక్కటే, అదివో అల్లదిగో, గరుడ గమన, శివ తాండవం, తరంగం, జానపద నృత్యాలను కళాకారులూ తనిష్క శర్మ, ధన్విని, వర్షిత, మనోజ్ఞ, లాస్య, హైతిక్ష సాయి, నందిత, శివాని, తన్వి, జోషిక, లక్ష్మి ప్రసన్న, అక్షర, రుత్విక, హైందవి, నిత్య, రాజేశ్వరి, ప్రతియ రెడ్డి, జస్విత, అధ్య మొదలైన వారు ప్రదర్శించారు.



నూతన దంపతులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశీర్వదించారు. ఇటీవల మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దిడ్డి రాంబాబు కుమారుడు డాక్టర్ కృష్ణ, డాక్టర్ అంజలి దంపతుల వివాహం తిరుపతిలో జరిగింది. ఆదివారం ఉదయం బర్కత్ పుర రాఘవేంద్ర స్వామి దేవాలయం సమీపంలోని దిడ్డి రాంబాబు ఇంటికి వెళ్లిన కేంద్ర మంత్రి నూతన దంపతులను ఆశీర్వదించి పూల బొకే అందజేశారు.

– కాచిగూడ, మే 4(నిఘా న్యూస్):

# పేట ఆసుపత్రి సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే జారే, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ రవి బాబు స్పెషల్ ఫోకస్

### పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు



**అశ్వారావుపేట, మే 4 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. గతంలో నెలకి పది ఉన్న ప్రసవాల సంఖ్య నేడు ఇరవై మూడుకి చేరింది. ఇందులో పదహారు నార్మల్ డెలివరీలు కాగా ఏడు సిజేరియన్ సెక్షన్లు అయ్యాయి. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. ప్రస్తుతం అశ్వారావుపేట ఆసుపత్రిలో ఇద్దరు ప్రసూతి వైద్యులు, ఇద్దరు మత్తు వైద్యులు, ఒక పిల్లల వైద్యులు, 4 ఎంబిబిఎస్ వైద్యులు ఉన్నారు. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో డాక్టర్లు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది.భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. డెబ్బై శాతం నార్మల్ డెలివరీ అవ్వడం పట్ల రాష్ట్ర టీవీవిపి కమిషనర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు ముపై నుండి నలబై వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల పేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

# సమిష్టి కృషితో కాలనీల అభివృద్ధి



ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం, మే 4 (నిఘా న్యూస్):** సమిష్టి సహకారంతో కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో 55 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పార్కును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పుష్ప ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మెల్యే జిఎంఆర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లికార్జున్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న పార్కు స్థల వివాదాన్ని పరిష్కరించి, జిహెచ్ఎంసి నిధులతో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో డైనింగ్ హాల్ ఏర్పాటుకు అతి త్వరలో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రఘురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, బల్దియ అధికారులు సురేష్, నరేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నర్సంపేట మార్కెట్ యార్డ్ను సందర్శించిన కలెక్టర్



**వరంగల్, మే 4 (నిఘా న్యూస్):** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్లో గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో మార్కెట్లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను. సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటానన్న ఎంపీ రామసహాయం

### ఖమ్మంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం



**ఖమ్మ, మే 4(నిఘా న్యూస్):** ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై జర్నలిస్టులతో మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని, మున్నేరు వరదల ప్రభావమప్పుడు కరుణగిరి, బొక్కల గడ్డ, జలగం నగర్, ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని, 50 సార్లకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లు, అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. తాను పోటీ చేసినప్పటి నుంచి అఖండ విజయంలో, ఈరోజు వరకు ప్రజా సంబంధాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్రికేయుల పాత్ర వినలేనిదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, రైల్వే రాయితీ పాసుల గురించి పాత్రికేయులు వివరించగా కచ్చితంగా తన వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరం, నియోజకవర్గ పరిధిలోని మీడియా పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి తదితరులు అందెల శ్రీరాములు యాదవ్ ను కలిసి పూల పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు.

- మహేశ్వరం, మే 4(నిఘా న్యూస్):

## పుట్టిన రోజున రక్తదానం చేసిన అందెల



**బాలాపూర్, మే 4(నిఘా న్యూస్):** మహేశ్వరం బీజేపీ పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. నాదర్గుల్ బీజేపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి గజమాలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదినం సందర్భంగా మిత్ర బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో తనవంతుగా రక్తదానం చేశారు. భవిష్యత్తులో ఆయన చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలని, ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మండల, డివిజన్ల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలాపూర్లో ఘనంగా మల్లన్న జాతర



**అమీన్పూర్, మే 4 (నిఘా న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు మల్లేష్, కృష్ణ, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి భూమి పూజ



**తూప్రాన్, మే 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గజ్వేల్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి. తూప్రాన్ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడడంతో తూప్రాన్ లోని పాత వాటర్ ట్యాంక్ ల వద్ద నీటి సమస్యను తీర్చడానికి నూతన బోరుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం స్టేట్ బ్యాంకు సమీపంలో నూతన అభివృద్ధి పనులకు భూమిపూజ చేసినారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు 3 పర్యాయాలు అవకాశం ఇచ్చిన గజ్వేల్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లలేదని గజ్వేల్ ప్రజానీకాన్ని చిన్నచూపు చూశారే తప్ప వెలగ పెట్టింది ఏమీ లేదన్నారు. ఇందులో కమిషనర్ గణేష్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ మధు, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, మాజీ కౌన్సిలర్ లు రవీందర్ గుప్తా, నారాయణ గుప్తా, రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జింక మల్లేష్, విశ్వరాజ్, నాగరాజు గౌడ్, బొల్లు నాగులు, నగేష్, రాము, చాకలి యాదగిరి, మెట్టెల ఆంజనేయులు, ఉమర్, అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**నారాయణపేట, మే 4 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే గోటూరు గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



# వడ్డే ఓబన్న ఆశయాలు సాధించాలి

విగ్రహా ఆవిష్కరణలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు, మే 4 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆదివారం ప్రాథమిక పాఠశాల పక్కన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలు వేసి నివాళులర్పించారు,. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల.ఐలయ్య మాట్లాడుతూ వడ్డే ఓబన్న జీవిత చరిత్ర బ్రిటిష్ వాళ్ళను ఎదిరించిన మహోన్నతమైన నాయకుడు ఓబన్న. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి,ఓబన్న బాల్య మిత్రునిగా ప్రాణ స్నేహితులుగా తలారిగా సైన్యాధిపతిగా యుద్ధ వీరుడుగా రేనాటి ప్రాంతంలో కరువు కాటకాలు, విలయ తాండవం చేస్తున్న సమయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ కొత్తగా ప్రవేశపెట్టిన రైతు వారి పద్ధతి ద్వారా పండిన పంట కంటే అధికశిస్తు వసూలు చేస్తూ పన్నులు కట్టలేని ప్రజల రైతుల ధన మాన ప్రాణాలను హరించేవారు ఇటువంటి ధారణ సమయంలో ఓపన్న నరసింహారెడ్డి కుడి భుజంగ ఉన్నారని బీర్ల ఐలయ్య అన్నారు. చిన్న సన్నా కారు మధ్యతరగతి రైతులు 10 వేల మందితో సైన్యాధిపతిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. వడ్డే ఓబన్న చరిత్ర పాఠ్యపుస్తకంలో ఏర్పాటు చేయాలని అన్నారు ఆలేరు పట్టణ కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఓబన్న ఆశయాలు సాధించాలన్నారు. ఆలేరు



నియోజకవర్గంలో నా గెలుపుకు వడ్డెర సోదరులు ఉయ్యాలవారి నరసింహారెడ్డికి తోడుగా ఉన్నారు. వడ్డెర సోదరులు కూడా అలా నాకు కృషి చేశారని అన్నారు. తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యానికి వియ్యాలవాడ నరసింహారెడ్డి తోడుగా ఉండి అనేక పోరాటం చేశారని అన్నారు. వడ్డరి ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని గురుకుల హాస్టల్ లో ఎంట్రన్స్ లేకుండా ఉచిత విద్యను అందించాలి. ప్రమాద వశాత్తు చనిపోయిన ప్రతి వడ్డెర కార్మికునికి 20 లక్షల ఇవ్వాలి 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలి జిల్లా కేంద్రంలో ఎకరం భూమిలో వడ్డెర భవనం కట్టించాలి యాదగిరిగుట్ట దేవస్థానం నందు వడ్డెర ధర్మసత్రాన్ని నిర్మించుకొనే నిమిత్తం ప్రభుత్వం ఒక ఎకరం స్థలం కేటాయించాలని జయపాల్ కోరారు. జాతికి కాకుండా యావత్తు తెలుగు ప్రజలకు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న, విగ్రహ దాత. ఇరగ దిండ్ల వెంకటేష్, సభ అధ్యక్షులు ఓబీసీ మచ్చ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా, వల్లపు ఉప్పలయ్య వడ్డెరి కార్పొరేషన్ సంఘం ఎంబీసీ చైర్మన్, జైపాల్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఎజాజ్, ఆలేరు మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, సీఐ కొండలరావు, మాజీ జెడ్పిటిసి నీలం పద్మ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వనజ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపాని శ్రీనివాస్ రెడ్డి,రాజపేట మండలం ఓబిసి వడ్డెర సంఘం నాయకులు బొంతు సుధాకర్ శివరాత్రి దానయ్య ఎత్తిరి గణేష్ గండికోట సంతోష్ అల్లకుంట్ల శ్రీనివాస్ దుంప వెంకన్న దండ్ల, వెంకటయ్య పల్లెపు రవి, సంపంగి ఐలయ్య వల్లపు నరేష్ వల్లపు రమేష్ ముక్కాల బాలయ్య అల్లకుంట్ల అంజయ్య వల్లపు సామి ఎత్తిరి బాలరాజు ముక్కాల అంజయ్య పల్లె రమేష్ దండ్ల యాదగిరి శివరాత్రి మల్లేష్ అల్లకుంట్ల అశోక్ తదితరులు వివిధ గ్రామాల నుండి వచ్చిన వడ్డెర కులస్తులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వడ్డెర ఓబన్న విగ్రహా ఆవిష్కరణ సభను విజయవంతం చేశారు.

# యువత ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, మే 4(నిఘా న్యూస్):** సాటిలేని మేటిగా యువతకు ఆకర్షించే విధంగా బ్లాక్ అండ్ వైట్ బట్టల దుకాణాన్ని,షాప్ యజమాని శివ కుమార్ తో కలసి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి పూల బొక్కే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాప్ యజమాని శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు సత్ప్రవర్తనతో వ్యాపారాలు చేసుకొని ఎదగాలని సూచించారు. యువకుల్ను వ్యాపారాలో ఎదిగినప్పుడే ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు.మంచి క్వాలిటీతో కూడుకున్న బట్టలను వినియోగదారులకు సరసమైన ధరలలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్, మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్,పార్టీ సీనియర్ నేత గణేష్ గుప్తా,నిరటి రాజు షాపూర్ రవి, మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్,మహేందర్ ముధిరాజ్, డాక్టర్ మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో దళితుడి పై దాడి దురదృష్టకరం

### అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

**బోడుప్పల్, మే 4 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 324వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ సుమారు 80 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రతిరోజు దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఒకవైపు హిందువులంతా ఒక్కటే అని డాంబికాలు కొడుతూ సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలంలో దళిత యువకుడు ఆంజనేయ స్వామి గుడిలో లోకి వచ్చాడని ఆ యువకుడిని విచక్షణహితంగా బట్టలు తీసి కొట్టడం దురదృష్టకరమని అన్నారు. యువకుడు దళితుడిగా పుట్టడమే అతని శాపమా... లేక భారతీయుడుగా పుట్టడం అతని నేరమా అని సూటిగా ప్రభుత్వాలను ప్రశ్నించాడు. ఒకవైపు పాకిస్తాన్ టెర్రరిజం పేరుతో భారతీయులను చంపుతుంటే, మరోపక్క దళితులనే కారణంతో ఎంతోమంది అమాయకులను బలి చేస్తున్నారన్నారు. సిద్దిపేటలోని దళితుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ కులం, మతం పేరుతో దాడులు చేసేవారు టెర్రరిస్టుల కన్నా ప్రమాదకరమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం



చర్యలు తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపతి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, యేసురాజు ఏ రాజేష్, గుర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై మురుగు నీటి ప్రవాహం



**ఉప్పల్, మే 4(నిఘా న్యూస్):** ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ మెయిన్ రోడ్డు పూర్తిగా డ్రైనేజీ నీరు ప్రవహించడంతో కాలనీవాసులు ఆ రోడ్డుగుండ వెళ్లే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మురుగు డ్రైనేజీ నీరు మోకాలు లోతు ప్రవహించడంతో పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. దుర్గంధ భరితమైన మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సౌత్ స్వరూప్ నగర్ మెయిన్ రోడ్డు పూర్తిగా డ్రైనేజీ నీటితో నిండి పోవడంతో కాలనీకి వెళ్లాలంటే కాలనీవాసులు నానా తంటాలు పడాల్సి వస్తుంది. సౌత్ స్వరూప్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు కిరువైపు లో ఉన్న కాలనీలా డ్రైనేజీ నీరంతా ప్రధాన రహదారిపై రావడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిస్థితిని అధికారుల దృష్టికి ఎన్నోసార్లు విన్నవించు కున్నప్పటికిని తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ తాత్కాలిక మరమ్మతులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే ప్రధాన రహదారి గుండా దాదాపు 30 కాలనీలవాసులు రాకపోకలు కొనసాగిస్తుంటారు.

అవుట్లెట్ లేని కారణంగా అనునిత్యం డ్రైనేజీ పొంగిపొర్లడంతో స్వరూప్ నగర్ కాలనీ వాసులకు శాపంగా మారుతుంది. డ్రైనేజీ సమస్యను పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని సౌత్ స్వరూప్ నగర్ కాలనీ ప్రతినిధులు బర్ల కృష్ణ, శివప్రసాద్, మహేశ్వర్,రాజు రెడ్డి, శ్రవణ్ కుమార్ గౌడ్, గురుమూర్తి, రమేష్, రాజు, కృష్ణ హెచ్చరించారు.



## సింహాచలం మృతుల కుటుంబానికి 25 లక్షల చెక్కు

**విశాఖపట్నం, 5 (నిఘా న్యూస్):** సింహాచలంలో ఏప్రిల్ 30న జరిగిన చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు చనిపోయిన విషయం తెలిసిందే మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా కూడా ప్రకటించింది.ఆదివారం చెక్కును విశాఖ జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ భీమిలి ఆర్డిఓ మాధుర్ మృతుల కుటుంబాలకు చెక్కును అందజేశారు.అడివి వరంకు చెందిన ఎడ్ల వెంకటరావు కుటుంబానికి 25 లక్షలు చెక్కును అందజేశారు.

## అబ్దుల్లాపూర్ మెట్ సిఐ గా అశోక్ రెడ్డి




**అబ్దుల్లాపూర్‌మెట్, మే 4 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా వై.అశోక్ రెడ్డి సైబర్ క్రైమ్ పి.ఎస్.నుండి రాచకొండ కమిషనర్ ఉత్తర్వుల మేరకు బదిలీపై వచ్చారు. ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ హెచ్ ఓ గా పనిచేసిన బి. అంజిరెడ్డి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్ళారు

## శిక్షా అవార్డ్స్ - 25 ప్రదానం చేసిన లీడ్ గ్రూప్




**హైదరాబాద్, మే 4 (నిఘా న్యూస్):** భారత విద్యా విప్లవానికి పునాది వేసిన దార్శనికులను సత్కరించినట్లు దేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ సంస్థ అయిన లీడ్ గ్రూప్ సీఈవో, కో-ఫౌండర్ సుమీత్ మెహతా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లో శిక్షా అవార్డ్స్ 2024-25 మూడవ ఎడిషన్‌లో జాతీయ, దక్షిణ మండల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. దేశంలోని అతిపెద్ద పాఠశాల అవార్డు కార్యక్రమాలలో ఇందులో మొదటిదని తెలిపారు. విద్య నిపుణులు, ఉపాధ్యాయులను గుర్తించి, సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో తెలంగాణలో 28, ఏపీలో 27, తమిళనాడు, కర్ణాటకలలో ఒక్కో రాష్ట్రంలో ఏడు పాఠశాలలు ఉన్నాయన్నారు. స్కూల్ లీడర్‌షిప్‌పై మాస్టర్ క్లాసులు నిర్వహించినట్లు తెలిపారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**బోడుప్పల్, మే 4 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య ఆధ్వర్యంలో హేమ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు, లక్ష్మీ గణపతి కాలనీ కమాన్ ను ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పిటిసి సభ్యులు, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రామచంద్రారెడ్డి, కొత్త రవి గౌడ్, పార్టీ సెక్రెటరీ మీసాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు గడసు జగదీశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, సిరిముల్లా శ్రీనివాస్, ఇల్లూరి శ్రీనివాస్ గుప్తా, గోపి, రామకృష్ణ, పాండురంగ, రాజశేఖర్ రెడ్డి, ధర్మావతి, జమునారాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో కరాటే శిక్షణ తరగతులు



**అశ్వారావుపేట, మే 4 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట హైస్కూల్ నందు కరాటే మాస్టర్ గడ్డం వెంకన్నబాబు అధ్వర్యంలో నెల రోజుల పాటు కొనసాగే వేసవి ఉచిత కరాటే శిక్షణ తరగతులను సీఐ నాగరాజు ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ కరాటే ఆత్మస్థైర్యాన్ని, క్రమశిక్షణను పెంపొందించేందుకు తోడ్పడుతుందని, కావున ఆసక్తి గల విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ జి.శేఖర్ పాల్గొనడం జరిగింది.



మీర్పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా నాదర్గుల్ పార్టీ కార్యాలయంలో కలిసి అయోధ్య రాముని శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఏ భీమ్ రాజ్, బూత్ అధ్యక్షులు రుద్ర వెంకటేష్, కోట్ల గోపాల్, రామోజీ భాస్కర్ చారి, సంపట్ల అనీల్, పోలే రాజు, యాదగిరి, రేణుకా, మాధురి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాపల్లి కృష్ణమ చారి, అందోజు దయానంద్ చారి, కలకొండ శ్రీనివాస్ చారి, విద్యావతి, ఒల్లోజు బ్రహ్మచారి, వేణుచారి, ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

- బాలాపూర్, మే 4 (నిఘా న్యూస్):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన ఇల్లందు విలేకరి బొమ్మగాని రమేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

- ఇల్లందు, మే 4(నిఘా న్యూస్):



శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు తెలుగుదేశం నాయకులు పొన్నారావు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

- శ్రీకాళహస్తి, మే 4 (నిఘా న్యూస్)

# 128కోట్లతో మధిరలో భూగర్భ డ్రైనేజీ

### భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

**మధిర, మే 4(నిఘా న్యూస్):** మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ,మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ. 128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమకూరుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం, గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహాశిల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఓబన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### వడ్డే ఓబన్న విగ్రహ దాత ఇరగ దింద్ల వెంకటేష్

**ఆలేరు, మే 4 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆదివారం ప్రాథమిక పాఠశాల పక్కన ప్రగానంలో వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వడ్డెర గోపన్న విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన విగ్రహ దాత ఇరుగదింద్ల వెంకటేష్, ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని బ్రిటిష్ వాళ్ళని ఎదిరించి భారతదేశ చరిత్రలో నిలిచిన ఏకైక నాయకుడు ఓబన్న ఓబన్నకొక ప్రత్యేక స్థానం ఉన్నదని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని ఇరగ దింద్ల వెంకటేష్ అన్నారు. అనంతరం ఓబన్న విగ్రహ దాత ఇరిగదింద్ల, వెంకటేష్ ను శాలువాతో సన్మానించిన ఆలేరు వడ్డెర సంఘం నాయకులు వల్లెపు ఉప్పలయ్య బొంతు సుధాకర్ దుంప వెంకన్న దండ్ల వెంకటయ్య పల్లెపు రవి, ఎత్తిరి గణేష్ గండికోట సంతోష్ తదితరులు సన్మానించారు.

## పెనగలూరులో తెలుగుదేశం కార్యకర్తల సమావేశం




**పెనగలూరు, మే 4(నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం తెలుగుదేశం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు కార్యకర్తలు మాట్లాడారు. అనంతరం కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, జనసేన పార్టీ యువ నాయకులు యనమల భాస్కర్, మాజీ జెడ్పిటిసి నాయుడోరి రమణయ్య యాదవ్, రాజంపేట పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు పీ.కే నాయుడును పెనగలూరు మండల పార్టీ అధ్యక్షులు వెంజర్ల నారాయణరెడ్డి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , జనసేన పార్టీ యువ యనమల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళ జాలర్లపై సముద్ర దొంగల దాడి

### 17మంది మత్స్యకారులకు గాయాలు

**చెన్నై,మే3(నిఘా న్యూస్):** చేపలు పట్టేందుకు వెళ్లిన తమిళనాడు మత్స్యకారులపై సముద్రపు దొంగలు దాడి చేశారు. ఈ ఘటన శుక్రవారం కోరమండల్ తీరంలో జరిగినట్లు తెలుస్తోంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని నాగపట్నం జిల్లాకు చెందిన 30 మందికి పైగా మత్స్యకారులపై కోరమండల్ తీరంలో చేపలు పడుతుండగా శ్రీలంక సముద్రపు దొంగల గ్యాంగ్ దాడి చేసింది. ఈ దాడిలో 17 మంది గాయపడ్డారు. కోడియక్కరైకి ఆగ్నేయంగా ఫైబర్ బోట్‌లో సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులపై స్పీడ్ బోట్‌లో వచ్చిన ఆరుగురు దొంగల ముఠా పదునైన ఆయుధాలతో దాడి చేశారు. తర్వాత ఏ·హూ పరికరాలు, ఫిషింగ్ వలలను దోచుకున్నారు. దొంగిలించిన వస్తువుల విలువ దాదాపు రూ. 10 లక్షలు బాధిత మత్స్యకారులు తెలిపారు. ఒడ్డుకు తిరిగి వచ్చిన తర్వాత గాయపడిన 17 మంది మత్స్యకారులు చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.

# క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం




### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**తాండూరు, మే 4 (నిఘా న్యూస్):** యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్ఐ శంకర్ వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని ఇందర్ చెడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాణప్ప ఆధ్వర్యంలో క్రికెట్ ఆటల పోటీలు నిర్వహించారు. నాలుగు క్రికెట్ జట్లు క్రికెట్ పోటీలలో పాల్గొనగా ప్రథమ విజేతగా ముంబై ఇండియన్స్ క్రికెట్ జట్టు నిలిచింది, ద్వితీయ విజేతగా ఆర్ సి బి క్రికెట్ జట్టు సరిపెట్టుకుంది. ప్రథమ, ద్వితీయ క్రికెట్ జట్ల విజేతలకు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్ఐ శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాణప్ప చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ విజేతలకు రూ. 10వేలు, కప్, ద్వితీయ విజేతలకు రూ. 5వేలు కప్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్సై శంకర్ మాట్లాడుతూ. బషీరాబాద్ మండలానికి మారుమూల గ్రామంగా ఉన్న, కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు గ్రామమైన ఇందర్ చెడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాణప్ప క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వ కారణమని సంతోషం వ్యక్తం చేస్తూ, వారికి అభినందనలు తెలిపారు.

## ఆలయ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జనార్ధన్ రెడ్డి



**కొలిమిగుండ్ల మే 4(నిఘా న్యూస్):** సంజామల మండలంలోని పేరు సోమల గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి గ్రామ టిడిపి నాయకులు బెలుం సురేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, బత్తుల వెంకట ప్రతాపరెడ్డి ఇంకా నాయకులు కార్యకర్తలు కలిసి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పురాతన ఆలయమైన చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 2.21 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో వారు ఆలయాలను కూడా పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వంలో అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంజామల మండల టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకట ప్రతాప్ రెడ్డి, సురేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, కిరణ్ కుమార్ ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



- డీసీసీ సమావేశంలో
- కాంగ్రెస్ కార్యకర్తల తిరుగుబాటు
- ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో



## బిఆర్ఎస్ నేతల వైపు ముగ్గు చూపిస్తున్నారని ఆరోపణలు

**సంగారెడ్డి, మే 4 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ కమిటీలపై తీవ్ర అసంతృప్తితో కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారిగా ఉప్పెనలా ఎగిసిపడ్డారు. ఆదివారం నిర్వహించిన డీసీసీ సమావేశం ఉద్రిక్తతలకు నిలయంగా మారింది. నేతలు కూర్చున్న బల్లల ముందు కార్యకర్తల ఆవేదన బహిరంగమైంది. సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్నాం. కానీ ఇప్పటికీ గుర్తింపు దక్కడం లేదు. అంటూ కొందరు కార్యకర్తలు సభలోనే ఫైర్ అయ్యారు. మంత్రి దామోదర రాజనర్సింహ, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశం బహిరంగ విమర్శలకు వేదికగా నిలిచింది. ఇందిరమ్మ హౌసింగ్ కమిటీల్లో బీఆర్ఎస్ నేతలకే మొగ్గ చూపారని ఆరోపించిన కార్యకర్తలు, నాయకత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఘటన కాంగ్రెస్‌లో పెరిగిన లోపలి అసంతృప్తిని బట్టబయలు చేస్తూ, ఉమ్మడి జిల్లాలో నాయకత్వానికి ఎదురవుతున్న తీవ్రమైన సవాలుగా మారింది. ఈ పరిణామాలపై అధిష్టానం తక్షణమే జోక్యం చేయాలంటూ పలువురు సీనియర్‌లు డిమాండ్ చేస్తున్నారు.







## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

### కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు

**అమరావతి, మే 4 (నిఘా న్యూస్)::** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు– రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు– తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.





## జూనియర్ బ్యాడ్మింటన్ విజేత చెలూరి శాన్వీ

**రాజేంద్రనగర్, మే 4 (నిఘా న్యూస్):** వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అత్తాపూర్ లో జరిగిన అప్పుడే మనకు ఖచ్చితంగా ఫలితాలు వస్తాయని దానికి ఉదాహరణ మ్యాచ్ పాయింట్ క్రీడాకారులే అని తెలిపారు. అండర్ 9 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో చెలూరి శాన్వీ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. ఫైనల్ మాచ్‌లో ప్రియా మీద 21/19 స్కోర్ తో పోరాడి గెలిచింది. అండర్ 11గర్ల్స్ సింగిల్స్ విభాగంలో తమ మ్యాచ్ పాయింట్ క్రీడాకారిని సహస్రపై పోరాడి 22/17 స్కోర్ తో సెమీ ఫైనల్ లో ఓడిపోయి ఫైనల్ లో పాల్గొనే అవకాశం చేజార్చుకుంది.అండర్ 11 గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్ 22/12 స్కోర్ తో సహస్ర గెలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఇక అండర్ 11 బాయ్స్ సింగిల్స్ సజయ్ తేరుపల్లి అద్భుతమైన ఆటతో సెమి ఫైనల్లో 24/22 స్కోర్ తో గెలిచి ఫైనల్ చేరుకుని ఫైనల్లో తనీష్ మీద 21/19 స్కోర్‌తో గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. అండర్ 11 బాయ్స్ డబుల్స్ విభాగంలో సజయ్ తెరుపల్లి, శ్రీలికిత్ జోడి ఫైనల్లో 22/20తో పోరాడి ఓడిపోయారు, సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్‌లు బహుకరించారు.ఈ సందర్భంగా శాన్వి చెలూరి, సహస్ర, సజయ్ తేరుపల్లి శ్రీలికిత్‌ని మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల ఆశీర్వదించారు. వేణు ముప్పాల మాట్లాడుతూ బ్యాడ్మింటన్‌పై అమ్మాయిలు ఎక్కువ ఆసక్తి చూపు తున్నారని, వాళ్ళకి సరైన కోచింగ్, ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు. రోజుకి 6నుండి 8గంటలు ప్రాక్టీస్ చేస్తూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్లేయర్ కరీమ్, మంజుల అంతర్జాతీయ క్రీడాకారుడు లింగేశ్వర రావు పాల్గొన్నారు.

# కులం అంటేనే బలం

- సమైక్యంగా ఉంటే ఏదైనా సాధించగలం
- మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, మే 4 (నిఘా న్యూస్):** ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పటాన్చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు,మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని, అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై మౌనం వీడని జిహెచ్ఎంసి

- అర్ధరాత్రుళ్లు భారీ శబ్దాలతో పనులు
- స్థానికులకు నిద్ర కరువు
- లలితానగర్‌లో యధావిధిగా ఆక్రమ సెల్లార్ తవ్వకాలు



**ముషీరాబాద్, మే 5(నిఘా న్యూస్):** ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్ మెట్ డివిజన్ లలితానగర్ కాలనీలో జనవాసాలను ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ కోసం జరుపుతున్న ఆక్రమ తవ్వకాలపై స్థానికులు జిహెచ్ఎంసి కమిషనర్, ముషీరాబాద్ సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ అధికారులకు వరుస ఫిర్యాదులు చేస్తున్న వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం మేరకు ఈ అక్రమ తవ్వకాలపై 'నిఘా' తెలుగుజాతీయ దినపత్రికలో 'జనవాసాల నడుమ ఆక్రమ సెల్లార్ తవ్వకాలు' శీర్షికతో శనివారం వార్తా కథనం ప్రచురితమైంది. ఈ ఆక్రమ సెల్లార్ తవ్వకాలపై జిహెచ్ఎంసి కి ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా వరుస ఫిర్యాదులు అందుతున్న, పత్రికలో వార్త కథనం ప్రచురితమైన స్థానిక జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్, సిబ్బంది గాని అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెల్లార్ తవ్వకాలపై తాము అభ్యంతరం చెబుతున్నా భవన యజమాని ఏ మాత్రం పట్టించుకోకుండా పనులను యధావిధిగా కొనసాగిస్తున్నాడని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రధానంగా అర్ధరాత్రుళ్లు డిటి నేటర్లతో అడ్డుగా వచ్చిన రాళ్లను పగల గొడుతున్నారని, జేసిపి తో భారీ గోతులు తీస్తున్నారని వారు పేర్కొంటున్నారు. అర్ధరాత్రుళ్లు భారీ శబ్దాలతో పనులు జరుగుతుండడంతో తాము ఇండ్లలో నిద్ర పోలేక పోతున్నామని వారు వాపోతున్నారు. భారీ శబ్దాల కారణంగా వృద్ధులు, పిల్లలు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

తవ్వకాలకు అడ్డుగా వచ్చిన బండ రాళ్లను పగల కొడుతుండడంతో ఒత్తిడికి తమ ఇండ్ల గోడలు పగుళ్లు తేలుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి వేళ సెల్లార్ తవ్వకాల కోసం పనులు చేపట్టడం వలన భారీ శబ్దాలు వెలువడ్డాయని, ఈ విషయమై తాము ఫోన్ ద్వారా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి, పోలీసులకు సమాచారం ఇచ్చామని వారు తెలిపారు. అయినప్పటికీ ఎవరు పట్టించు కోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉండి సెల్లార్ పనులు జరిగితే చుట్టుపక్కల ఇండ్లు కూలిపోయే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరు భవన యజమాని కనీస జాగ్రత్తలు తీసుకోకుండా అనుమతి లేకుండా సెల్లార్ తవ్వకాలు జరుపుతూ తమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని వారు వాపోతున్నారు.

## మే 7న శ్రీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు

**బాలాపూర్, మే 4 (నిఘా న్యూస్):** వైశాఖ శుద్ధ దశమి మే 7 న యాకత్ పుర లోని 450 సంవత్సరాల చరిత్ర కలిగిన చారిత్రాత్మక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో నిర్వహిస్తున్న అమ్మవారి జయంతి ఉత్సవాలకు భాగ్యనగరంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగిల్ ట్రస్టీ ఛైర్మెన్ కొండ్లె మల్లికార్జున్, స్త్రీ హస్తిన మహిళా మండలి అధ్యక్షురాలు డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ హస్తిన మహిళా మండలి, కాళీ కుటుంబ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం 6 గంటలకు గణపతి పూజ, ఏడున్నరకు అభిషేకం, ఎనిమిదిన్నరకు సామూహిక కుంకుమార్చనలు, 10 గం. లకు గోపూజ నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. సంకీర్తనమ్మ, పూర్ణశాంతి గుప్తా ఆధ్వర్యంలో జరిగే గోపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాసనగొట్టు రాజశేఖర్, దయాకర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.


























Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com